# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.27-06-2016 సోమవారం ఉదయం గం.11.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 20-06-2016. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/119 - ది.25-05-2016న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/120 - విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యములో ఉన్న డా.కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ మరియు 10 MGD ప్లాంటు, రామలింగేశ్వరనగర్ వాటర్ వర్క్స్ మరియు 46 MGD గంగిరెద్దుల దిబ్బ వాటర్ వర్క్స్, గుణదల మరియు స్విమ్మింగ్ పూల్ (గాంధీనగర్, కె.ఎల్.రావు నగర్ మరియు గురునానక్ కాలనీ) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతినిత్యము అవసరమై యున్నది. ఒక సంవత్సర కాల నిర్వహణకు షుమారు 290 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ అవసరమై యున్నది.

సదరు ఒక సంవత్సర కాలమునకు అవసరమైన లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సరఫరా మరియు క్లోరిన్ సిలిండర్ల నిర్వహణా ఛార్జీల నిమిత్తం తయారు చేసిన అంచనా మొత్తం రూ.49,85,000/- లు అవసరమైయున్నది.

కావున, నగరపాలక సంస్థకు ఒక సంవత్సర కాలమునకు అవసరమై యున్న మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు క్లోరిన్ సిలిండర్ల నిర్వహణా ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.49.85,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చును 2016-17 బడ్జెట్ వాటర్ సప్లయి నిర్వహణ నిమిత్తం కేటాయించిన జనరల్ ఫండు నుండి చేయు నిమిత్తం స్థాయీ సంఘం వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-124823/2016)

3/121 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు G.O.No.101, MA&UD (Budget) 2016 అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ సెంట్రల్ నియోజకవర్గము శాసనసభ్యులు శ్రీ బోండా ఉమామహేశ్వరావు గారు మొత్తము 33 పనులు రూ.500.00 లక్షలతో చేయమని నివేదించియున్నారు. సదరు 33 పనులలో ఈ క్రింది 8 పనులు స్థాయీ సంఘము అమోదము పొందవలసియున్నది.

1. విజయవాడ నగరములోని సర్కిల్-2 సెంట్రల్ నియోజకవర్గము పరిధిలోని సిమెంటు రోడ్లు, డ్రయిన్లు, మరియు యు.జి.డి. లైన్లు GoAP Grant క్రింద చేపట్టుటకు అంచనాలు రూపొందించి పనులు చేపట్టుటకు టెండర్లు పిలుచు నిమిత్తము.

2. కనుక అందు ఈ క్రింది తెలిపిన రూ.20.00లక్షల పైబడిన పనులను స్టాండింగ్ కమీటి వారి ముందుంచటమైనది.

| వరుస నెం. | పని వివరము | అంచనా రూ. |
|---|---|---|
| 1. | 1వ డివిజన్ నందు సంఘము రోడ్డునకు బుడమేరు బ్రిడ్జి నుండి ప్రశాంతి నగర్ వరకు సిమెంటు రోడ్డు వేయుట | 48.56 |
| 2. | 20వ డివిజన్ నందు చింతావారి వీధి రామమందిరం రోడ్డు నస్రుల్లాఖాన్ రోడ్డు మహబూబ్ సుభాని కాలనీ క్రాస్ రోడ్డు, సంజీవయ్య కాలనీ క్రాస్ రోడ్డు, యాసిన్ వీధి, కార్మికపురం క్రాస్ రోడ్డు, వగైరా రోడ్లకు సి.సి.రోడ్లు, సి.సి.డ్రయిన్ నిర్మించుట | 49.93 |
| 3. | 42వ డివిజన్ లోని రామకోటి మైదానం ఏరియా రోడ్లకు సిమెంటు రోడ్లు వేయుట | 25.00 |
| 4. | 42వ డివిజన్‌లో సీతన్నపేట క్రాస్ రోడ్లకు సిమెంటు రోడ్లు వేయుట | 25.00 |
| 5. | 42వ డివిజన్‌లో పిన్నాలవారి వీధి, పసలవారి వీధి, యాళ్ళవారి వీధి, ఉడతావారి వీధి రోడ్లకు సి.సి.రోడ్లు వేయుట | 32.00 |
| 6. | 47వ డివిజన్‌లో బ్రహ్మయ్యపంతులు వీధి మరియు కొమ్ము వారి వీధులకు సిమెంటు రోడ్లు వేయుట | 25.00 |
| 7. | 57వ డివిజన్‌లోని ప్రశాంతినగర్ 2వ క్రాస్ రోడ్డునకు డ్రైనేజి లైను మరియు సిమెంటు రోడ్డు వేయుట | 22.93 |
| 8. | 58వ డివిజన్‌లోని విశాలాంధ్ర కాలనీ రోడ్లకు డ్రైనేజి లైను మరియు సిమెంటు రోడ్డు వేయుట | 22.63 |

పై అధికారుల సూచనలను అనుసరించి సదరు పైన తెల్పిన జి.ఓ. ననుసరించి పనులు మంజూరుగాబడినవి. సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(E11-120653/16) (GO AP Grant)

4/122 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కాల్వ గట్ల యందు నివసించు కుటుంబాలు మరియు రోడ్లు వెడల్పు చేయునప్పుడు తొలగించిబడిన గృహ వాసులను జక్కంపూడి నందు నగరపాలక సంస్థ వారిచే నిర్మించబడిన గృహ సముదాయములో ఇళ్ళు కేటాయించడం జరిగినది.

సదరు జక్కంపూడి కాలనీ నందు ప్రస్తుతం 11 మంది వర్కర్లు పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు పారిశుద్ధ్య పనులు విజయవాడ నగరపాలక సంస్థ కార్మికులచే నిర్వహించబడుచున్నవి. సదరు కాలనీని ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణకు మరియు మిగిలిన గృహములను లబ్దిదారులకు కేటాయించడం జరిగినది. అందుచే సదరు కాలనీ యందు డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్, రోడ్లు అన్నీ శుభ్రపరచడం మరియు కాలువలు శుభ్రపరచడం వగైరా నిరంతరం అక్కడే నివసించుచున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయుటకుగాను అదనముగా మరియొక 25 మంది వర్కర్లు అవసరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వులు G.O.Ms.No.279, తేది: 31-12-2015 ప్రకారం సర్వే నిర్వహించి పారిశుద్ధ్య పనులను ఏజన్సీలకు అప్పగించవలసియున్నది. మరియు కృష్ణా పుష్కరములు ఆగష్టు నెలలో నిర్వహించవలసి యున్నది. అందుచేత సర్వే నిర్వహించి, టెండర్లు పిలిచి పారిశుద్ధ్య పనులను ఏజన్సీలకు అప్పగించుటకుగాను ది.31-8-2016 వరకు సమయం పట్టును. ఆ తదనంతరము శాశ్వత పారిశుద్ధ్య కార్మికులను సదరు కాలనీకి పంపి పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు చర్యలు గైకొనబడును. ఈ లోపుగా ది.25-5-2016 నుండి 31-8-2016 వరకు 99 రోజులు, రోజుకు రూ.303/- వేతనం చెల్లించు పద్ధతిపై 25 మంది కార్మికులను కాంట్రాక్టు ఏజెన్సీ ద్వారా నియమించడంపై సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్ధం చేయవలసినదిగాను, అందులకు అగు వ్యయం రూ.7,49,925/- మంజూరు చేయవలసినదిగా (99x25x303) మరియు సదరు కాలనీ నందు అవసరమగు డంపర్ బిన్‌లు, ట్రై సైకిళ్ళు, పుష్‌కార్ట్‌లు వగైరా కొనుగోలు చేయుటకు అవసరమగు వ్యయం రూ.3,75,000/- కూడా మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-124065/16)

5/123 - 1) విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 56 కిలోమీటర్లలో లిట్టర్ ఫ్రీ జోన్ నిర్ణయించిన సదరు ఏరియాలలో అనగా ఎమ్.జి.రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులు 24 x 7 మూడు షిఫ్టులలో చెత్తను మరియు యితర వ్యర్థములను ఎప్పటికప్పుడు తొలగించడం జరుగుచున్నది. సదరు ఏర్పడిన చెత్తను మరియు సేకరించిన చెత్తను డస్ట్‌బిన్‌ల యందు వేయుటకు నిర్ణయించి ప్రప్రథముగా ఎమ్.జి.రోడ్డు నందు వివిధ వాణిజ్య కూడళ్ళ యందు, బస్ స్టాపుల యందు మరియు షాపింగ్ మాల్స్ వగైరాల వద్ద ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోవడమైనది. అందులకుగాను దక్షిణ మధ్య రైల్వే వారికి తయారుచేసి సరఫరా చేసిన ఏజెన్సీ వారిని పిలిచి వివరించవలసినదిగా కోరగా మెస్సర్స్ రెయిన్‌బో ఇండస్ట్రీస్ వారు కమీషనర్ గారి ఛాంబరు నందు వారు తయారు చేసిన డస్ట్‌బిన్‌ను నమూనాను ప్రదర్శించడమైనది. కమీషనరుగారు సదరు స్టెయిన్ లెస్ స్టీల్ డస్ట్‌బిన్‌ను పరిశీలించి అత్యవసరముగా 30 బిన్‌లు సరఫరా చేయవలసినదిగా కోరియున్నారు.

2) అందులకుగాను సదరు ఏజెన్సీ వారు సమ్మతించి ఒక్కొక్క స్టెయిన్ లెస్ స్టీల్ డస్ట్‌బిన్ 125 లీటర్ల ఎత్తు గల స్టాండుకు బిగించబడినది. అన్ని పన్నులు, స్థాపించడం రవాణా ఖర్చులు, యితర మెటీరియల్స్ వగైరా కలిపి ఒక్కొక్క దానికి రూ.11,500/- ధరను సూచించినారు. సదరు 30 బిన్‌లు సత్వరమే తయారుచేసి ఏర్పాటు చేయవలసినదిగా సప్లై ఆర్డర్ కూడా యివ్వడం జరిగినది. సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్ధం చేయవలసినదిగాను మరియు అందులకు అగు వ్యయము రూ.3,45,000/- (అక్షరాలా మూడు లక్షల నలభై ఐదు వేలు) కూడా మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-124410/16)

6/124 - విజయవాడ నగరపాలక సంస్థ యొక్క కార్పోరేటర్లు గతములో మాదిరిగానే Educational Tour గా ఢిల్లీ, పూణె, చంఢీగర్, అమృత్‌సర్ మరియు మనాలి నగరపాలక సంస్థలు మొదలగు ప్రాంతములు విచ్చేసి అక్కడి పరిస్థితులు, స్థితి గతులు మొదలగు విషయములను తెలుసుకొన కోరిన దరిమిలా సదరు టూర్ కార్యక్రమము ఏప్రియల్ 29, 2016 నుండి

మే 13, 2016 వరకు షెడ్యూల్ ప్రోగామ్‌గా నిర్ణయించటమైనది. సదరు టూర్ ప్రోగ్రామ్ నిర్వహించుటకు "Southern Travels Pvt. Ltd.," వారు తమ అంగీకారము తెలిపియున్నారు. దరిమిలా 37 మంది కార్పోరేటర్లు మరియు 5 గురు సిబ్బంది కలిపి 42 మంది తమ సమ్మతిని తెలిపినందున, సదరు 42 మంది టూర్‌నకు అగు ఖర్చు ఒక్కొక్కరికి రూ.65,440/-లు x 42 = రూ.27,48,480/-లు, దానిపై 4.35% Service Tax అనగా రూ.1,19,559/-లు మొత్తము కలిపి రూ.28,68,039/-లు "Southern Travels Pvt., Ltd.," వారు అంచనావేసి ఆఫీసునకు అందజేసినారు.

కనుక టూర్ ప్రోగ్రామ్‌ను నిర్వహించుటకు రూ.28,70,000/-లు సెక్రటరీ సెల్ నందు పనిచేయుచున్న శ్రీ ఎ. హనుమంతరావు, జూనియర్ అసిస్టెంట్ పేరున డ్రా చేసి "Southern Travels Pvt. Ltd.," వారికి రూ.28,68,039/-లు అడ్వాన్సుగా చెల్లించటమైనది.

అలాగే అత్యవసర ఖర్చుల నిమిత్తము రూ.2,00,000/-లు శ్రీ ఎ.ఉదయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారి పేరున అడ్వాన్సుగా డ్రా చేయటమైనది.

- శ్రీ ఎ. హనుమంతరావు, జూ.అ. పేరున డ్రా చేసిన అడ్వాన్సు .. రూ.28,70,000/-లలో "Southern Travels Pvt., Ltd.," వారికి అడ్వాన్సుగా చెల్లించిన మొత్తము రూ.28,68,039/-లు, మిగిలిన రూ.1,961/-లు తిరిగి నగరపాలక సంస్థకు చలానా నెం.17526259 ద్వారా తేది: 10-6-2016న జమ చేయడమైనది.
- శ్రీ ఎ .ఉదయ్ కుమార్, ఇ.ఇ. పేరున డ్రా చేసిన అడ్వాన్సు .. రూ.2,00,000/- లలో ఖర్చు చేసిన మొత్తము రూ.23,350/-లు, మిగిలిన రూ.1,76,650/-లు నగరపాలక సంస్థకు చలానా నెం.0699 ద్వారా తేది: 13-6-2016న తిరిగి జమ చేయడమైనది.
- స్టడీ టూర్ ప్రోగ్రామ్ ది.13-05-2016వ తేదీతో ముగిసినది.

"Southern Travels Pvt., Ltd.," వారికి చెల్లించిన రూ.28,68,039/- లకు సంబంధించిన బిల్లులు ఆఫీసుకు సమర్పించవలసియున్నది.

కనుక, స్టడీ టూర్ విషయములో ఆఫీసు వారు తీసుకొన్న చర్యలను ర్యాటిఫై చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.M3-131220/2014)

7/125 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వరరావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానీపురం ఎమ్.సి. షాపింగ్ కాంప్లెక్సు, కాళేశ్వరరావు ఎమ్.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, లాల్ బహదూర్ శాస్త్రి ఎమ్.సి. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, పాదుర్తి సుందరమ్మ హై స్కూల్ షాపింగ్ కాంప్లెక్సు, గాంధీజీ మినీ క్లాత్ మార్కెట్, చిట్టినగర్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్సు, చిట్టినగర్ కమర్షియల్ కాంప్లెక్సు-2, రామ్‌గోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ క్యాంటీన్, కె.బి.ఎన్.కాంప్లెక్సు దగ్గర గల డ్వాక్వా బజార్ స్టాల్ నందలి కొన్ని షాపులు లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల లీజుకాలము 25 సంవత్సరముల లోపున ఉన్నవి.

కావున, ది కమీషనర్ & డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-2-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు (షాపుల లీజు రెన్యువల్ జాబితాలు జతపరచడమైనది) రెన్యువల్ చేయవలసియున్నది. సదరు షాపులకు ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% పెంపుదల

చేసి, నెలసరి అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారం సేవా పన్నుతో కలిపి లీజుదారులు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలము లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N1-127850/2016)

8/126 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-II ఏరియాలోని డా.యన్.టి.ఆర్. పార్కింగ్-కమ్- కమర్షియల్ కాంప్లెక్సు, డా.యన్.టి.ఆర్. పార్కింగ్- కమ్-కమర్షియల్ కాంప్లెక్సు సమీపమున గల షాపు, అరండల్ మున్సిపల్ కార్పోరేషన్ కాంప్లెక్సు, గోవిందరాజుల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, మహంతి మార్కెట్ కాంప్లెక్సు, సి.వి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్సు, అజిత్‌సింగ్ నగర్ యం.కె.బేగ్ షాపింగ్ కాంప్లెక్సు, మధురానగర్ షాపింగ్ కాంప్లెక్సు, రాజగోపాలాచారి మార్కెట్ కాంప్లెక్సు, డా.దమ్మాలపాటి రామారావు వెజిటబుల్ మార్కెట్ కాంప్లెక్సు, గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్సు-I, గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్సు-II, శ్రీకృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు, రెహమాన్ పార్క్ షాపుల** నందలి కొన్ని షాపుల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి లీజుకాలము 25 సంవత్సరముల లోపున ఉన్నది. ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు (షాపుల లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది) రెన్యూవల్ చేయవలసియున్నది. సదరు షాపులకు ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% పెంపుదల చేసి అద్దె నిర్ణయించి మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించుటకు, లీజుదారులు నెలసరి అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవాపన్నుతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలము లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.N3-106931/2014)

9/127 - విజయవాడ నగరపాలక సంస్థలోని **18వ డివిజన్ నందు గల ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు నందలి మొదటి అంతస్థులో 700 చ.అ.లు గల ఆఫీసు ప్రాంగణమును** మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ వారు, తమకు కేటాయించవలసినదిగాను, జనరేటర్ ఏర్పాటు కొరకు నేల అంతస్థులో 10X10 చ.అ.ల విస్తీర్ణము గల స్థలమును కూడా కేటాయించవలసినదిగాను మరియు సదరు సంస్థ వారు ఫైబర్‌నెట్ ద్వారా డిస్ట్రిక్ట్ లెవల్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ సర్వర్‌ను నెలకొల్పి, ప్రభుత్వ కార్యకలాపములు త్వరితగతిన ప్రసారము చేయుటకు తోడ్పడునని ది.09-05-2016 నాటి ధరఖాస్తు ద్వారా కోరియున్నారు.

ఇందుపై, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు నందలి మొదటి అంతస్థులో 732 చ.అ.లు గల ఆఫీసు ప్రాంగణము ఖాళీగా ఉన్నది. సెక్షన్ 148(1), హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టము, 1955 ప్రకారము కమీషనరు గారికి ఒక సంవత్సరకాలము వరకు లీజు మంజూరు చేయు అధికారము కలదు.

G.O.Ms.No.37 ఫైనాన్స్ (FMU-TR&B) డిపార్ట్‌మెంట్, ది.07-03-2016న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల భవనముల అద్దెలను ఒక చదరపు అడుగునకు రూ.15/-లుగా నిర్ణయించినారు. ఆ ప్రకారము 732 చ.అ.ల విస్తీర్ణమునకు చ.అ.నకు రూ.15/- లు చొప్పున సదరు ప్రాంగణమునకు నెలసరి అద్దె రూ.10,980/-లు మరియు సదరు అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవా పన్నుతో కలిపి లీజుదారు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-06-2016

నుండి ది.31-05-2017 వరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ వారికి లీజు కేటాయించుచూ ఉత్తర్వులు జారీచేయటమైనది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ వారికి ఇంధిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు నందలి మొదటి అంతస్థులో 732 చ.అ.ల విస్తీర్ణము గల ఆఫీసు ప్రాంగణమునకు నెలసరి అద్దె రూ.10,980/-లు మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవా పన్నుతో కలిపి చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-06-2016 నుండి ది.31-05-2017 వరకు లీజు కేటాయించిన ఆఫీసు వారు తీసుకొన్న చర్యను సమాచార నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.N5-123384/2016)

10/128 - విజయవాడ నగరపాలక సంస్థలోని **3వ డివిజన్ నందు గల అరుళ్ నగర్ కమ్యూనిటీ హాలును** టెండరు కం బహిరంగ వేలము మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.11/300, ది.28-12-2015 ప్రకారము శ్రీ చిలుకోటి మురళి గారికి ఒక సంవత్సరమునకు రూ.9,59,689/-లు మరియు అమలులో గల సర్వీస్ టాక్సు రూ.1,39,155/-లతో కలిపి చెల్లించు పద్ధతిపై లీజు కేటాయించటమైనది. సదరు లీజుదారు టెండరు సమయమున చెల్లించిన EMD రూ.2,10,000/-లు మినహా మిగిలిన మొత్తము రూ.8,88,844/-లు చెల్లించవలసినదిగా ది.28-01-2016 మరియు ది.22-02-2016న గల ఈ కార్యాలయము నోటీసుల ద్వారా కోరినప్పటికీ, లీజుదారుని నుండి ఎటువంటి స్పందన లేనందున, టెండరు నిబంధనల ప్రకారము వారి టెండరును రద్దుపరచి, వారు చెల్లించిన EMD రూ.2,10,000/-లను నగరపాలక సంస్థ నిధులకు జమచేయటమైనది. అరుళ్ నగర్ కమ్యూనిటీ హాలు నగరపాలక సంస్థచే నిర్వహించబడుచున్నది. సదరు కమ్యూనిటీ హాలును వినియోగించి, ఫంక్షన్లు నిర్వహించుటకు స్థానిక ప్రజలు ఆసక్తి చూపనందున, నిరూపయోగముగా ఉండి, ఎటువంటి ఆదాయము వచ్చుట లేదు మరియు కమ్యూనిటీ హాలు భవనము పాడగుచున్నది.

యిట్టి స్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, సెక్రటరీ టు గవర్నమెంట్, ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ & కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వింగ్ వారి లేఖ నెం.03/ITE&C/COMM/2016, ది.10-05-2016 ప్రకారముగా ఫస్ట్ ఫ్లోర్ నందు "NIC సెంటర్"ను మరియు గ్రౌండ్ ఫ్లోర్ నందు "APSFL-Fiber Grid NOC"ను ఏర్పాటు చేయుటకు అరుళ్ నగర్ కమ్యూనిటీ హాలును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

G.O.Ms.No.37 ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, ది.07-03-2016 ప్రకారముగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల స్థలములు, భవనములపై అద్దెలను ఒక చ.అ.నకు రూ.15/-లుగా ప్రభుత్వము వారు నిర్ణయించినారు. అరుళ్ నగర్ కమ్యూనిటీ హాలు గ్రౌండ్ ఫ్లోర్ 2041 చ.అ.లు మరియు ఫస్ట్ ఫ్లోర్ 2041 చ.అ.లు కలిపి మొత్తము 4082 చ.అ.ల విస్తీర్ణముపై చ.అ.నకు రూ.15 లు చొప్పున నెలసరి అద్దె ఒక్కొక్క ఫ్లోర్‌నకు రూ.30,615/-లుగా నిర్ణయించడమైనది.

మరియు HMA Act, సెక్షన్ 148 (1) ప్రకారముగా ఒక సంవత్సరకాలమునకు లీజు మంజూరు చేయు అధికారము కమీషనరు గారికి ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణము దృష్ట్యా, విజయవాడ ప్రాముఖ్యతను అనుసరించి, అరుళ్ నగర్ కమ్యూనిటీ హాలును ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ & కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ వారికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే కోరబడినందున సదరు కమ్యూనిటీ హాలును ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ & కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ వారికి ఒక సంవత్సర కాలమునకు ఒక్కొక్క ఫ్లోర్‌నకు రూ.30,615/-ల నెలసరి అద్దెపై కేటాయించుచూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను సమాచార నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.N4-108584/2014)

11/129 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందినటువంటి స్విమ్మింగ్ పూల్స్ నందు స్విమ్మింగ్ చేయుటకుగాను ప్రస్తుతము అడ్మిషన్ ఫీజు మరియు స్విమ్మింగ్ ఫీజులు ఈ క్రింది పట్టికలో తెలియజేయబడిన విధముగా వసూలు చేయబడుచున్నవి.

**పట్టిక-I**

| వ. నెం. | ప్రదేశము | ప్రస్తుతము వసూలు చేయుచున్న అడ్మిషన్ ఫీజు మరియు స్విమ్మింగ్ ఫీజుల వివరములు | | |
|---|---|---|---|---|
| | | అడ్మిషన్ ఫీజు రూ. | స్విమ్మింగ్ ఫీజు నెలకు (పెద్దలకు) రూ. | స్విమ్మింగ్ ఫీజు నెలకు (పిల్లలకు) రూ. |
| 1 | విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్విమ్మింగ్ పూల్స్ | రూ.1,000/- | రూ.400/- | రూ.200/- |

మరియు విజయవాడ నగరములో ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ క్లబ్ మరియు గుంటూరు, ఏలూరు మరియు గ్రేటర్ హైద్రాబాద్ నగరపాలక సంస్థల నందలి స్విమ్మింగ్ పూల్స్ నందు స్విమ్మింగ్ చేయుటకుగాను ప్రస్తుతము ఈ క్రింది తెలిపిన విధముగా స్విమ్మింగ్ ఫీజు మరియు అడ్మిషన్ ఫీజు వసూలు చేయుచున్నట్లుగా తెలియుచున్నది.

**పట్టిక-II**

| వ. నెం. | ప్రదేశము | ప్రస్తుతము వసూలు చేయుచున్న అడ్మిషన్ ఫీజు మరియు స్విమ్మింగ్ ఫీజుల వివరములు | | |
|---|---|---|---|---|
| | | అడ్మిషన్ ఫీజు రూ. | స్విమ్మింగ్ ఫీజు నెలకు (పెద్దలకు) రూ. | స్విమ్మింగ్ ఫీజు నెలకు (పిల్లలకు) రూ. |
| 1 | ఎగ్జిక్యూటివ్ క్లబ్, విజయవాడ. | రూ.5,000/- | రూ.1,000/- | 750/- |
| 2 | గుంటూరు నగరపాలక సంస్థ. | -- | రూ.1,200/- | రూ.1,000/- |
| 3 | ఏలూరు నగరపాలక సంస్థ. | -- | రూ.750/- | రూ.450/- |
| 4 | గ్రేటర్ హైద్రాబాద్ నగరపాలక సంస్థ. | -- | రూ.2,000/- | -- |

కావున, పట్టిక-IIలో ప్రస్తుతము యితర ప్రాంతములలో గల స్విమ్మింగ్ పూల్స్ నందు వసూలు చేయుచున్న స్విమ్మింగ్ ఫీజులను, పట్టిక-Iలో విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్విమ్మింగ్ పూల్స్ నందు వసూలు చేయుచున్న స్విమ్మింగ్ ఫీజులతో పోల్చిన యెడల తక్కువగా ఉన్నందున, సిబ్బంది జీతములు మరియు మెయింటనెన్స్ ఛార్జీలు పెరిగినందున, నగరపాలక సంస్థకు చెందిన స్విమ్మింగ్ పూల్స్ నందు స్విమ్మింగ్ ఫీజు మరియు అడ్మిషన్ ఫీజుల రేట్లు పెంచినచో నగరపాలక సంస్థకు ఆదాయము సమకూరునని తెలియజేయటమైనది.

అందువలన విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్విమ్మింగ్ పూల్స్ నందు ప్రతిపాదిత స్విమ్మింగ్ ఫీజు మరియు అడ్మిషన్ ఫీజుల రేట్లు ఈ క్రింది తెలిపిన విధముగా సూచించటమైనది.

**పట్టిక-III**

| వ. నెం. | ప్రదేశము | ప్రతిపాదిత అడ్మిషన్ ఫీజు మరియు స్విమ్మింగ్ ఫీజుల వివరములు | | |
|---|---|---|---|---|
| | | అడ్మిషన్ ఫీజు రూ. | స్విమ్మింగ్ ఫీజు నెలకు (పెద్దలకు) రూ. | స్విమ్మింగ్ ఫీజు నెలకు (పిల్లలకు) రూ. |
| 1 | విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్విమ్మింగ్ పూల్స్ | రూ.2,000/- | రూ.1,000/- | రూ.500/- |

కావున, పట్టిక-Iలో ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్విమ్మింగ్ పూల్స్ నందు వసూలు చేయుచున్న అడ్మిషన్ ఫీజు మరియు స్విమ్మింగ్ ఫీజుల రేట్లను, పట్టిక-IIIలో ప్రతిపాదించిన విధముగా సవరించి వసూలు చేయు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.Sports-127012/2016)

12/130 - విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-I పరిధిలో భూగర్భ డ్రైనేజి కంప్లైంట్లు ఎక్కువగా వచ్చుచున్నవి. ఈ కంప్లైంట్లు త్వరితగతిన పూర్తి చేయుటకుగాను ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాహనములు సర్కిల్-II & సర్కిల్-III పరిధిలో పని చేయుచున్నవి. సర్కిల్-I పరిధిలో పని చేయుటకుగాను ప్రస్తుతం వాహనము లేదు.

కావున, అధికారులు ప్రస్తుతం అద్దె ప్రాతిపదిక పద్ధతిపై ఒక వాహనమును ఒక్క సంవత్సరం కాలముపాటు వినియోగించవలసినదిగా కోరియున్నారు. కావున, అధికారుల యొక్క మౌఖిక ఆదేశముల ప్రకారంగా భూగర్భ డ్రైనేజి క్లీనింగ్ మిషన్‌ను ఒక్క సంవత్సరం కాలముపాటు వినియోగించుటకు రూ.30.60 లక్షలు వ్యయం అగుచున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధికి ఒక్క సంవత్సరం కాలంపాటు అద్దె ప్రాతిపదికపై ఒక భూగర్భ డ్రైనేజి క్లీనింగ్ మిషన్ (Air tech) వినియోగించుటకుగాను మరియు వినియోగించుకున్న కాలమునకు రూ.30.60 లక్షలు Hire Charges చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.V1-127579/16)

13/131 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డును, నిర్మలా కాన్వెంటు జంక్షన్ (NH-5) నుండి మదర్ థెరిస్సా బొమ్మ వరకు రోడ్డు వెడల్పు మరియు నూతన సెంటర్ డివైడర్ నిర్మాణపు పనిని ప్రస్తుతం చేపట్టుట జరుగుచున్నది. వెడల్పు చేయుచున్నందున పాత డివైడర్ లైటింగ్ పోల్స్‌ను తీసివేసి నూతనముగా నిర్మాణము చేయుచున్న సెంటర్ డివైడర్ నందు క్రొత్త లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున, పైన ఉదహరించిన ప్రాంతము నందు సెంటర్ డివైడర్ నూతన లైటింగ్ పోల్స్, కేబుల్స్, జంక్షన్ బాక్సులు మొదలుగునవి ఏర్పాటు చేయుటకుగాను అంచనా రూపొందించడమైనది. అంచనా విలువ రూ.24,36,000/-లకు తయారు చేయడమైనది.

కావున సదరు పనిని చేపట్టుటకు, అంచనా మొత్తం రూ.24,36,000/-లు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుతూ సమర్పించడమైనది.
(Rc.E3-126436/2016)

14/132 - శ్రీమతి పి.వరలక్ష్మి ది.02-03-2016న గల అర్జీనందు తన భర్త అయిన శ్రీ పి.ద్వారకా ప్రసాద్, రోడ్ గ్యాంగు మజ్దూరు "DCMP, DM+ Treatment" వైద్యము నిమిత్తము ప్రవీణ్ హాస్పిటల్, విజయవాడ నందు ది.24-09-2015 నుండి ది.27-09-2015 వరకు ఇన్‌పేషెంటుగా చికిత్స తీసుకొనుచూ ది.27-09-2015 న మరణించినారనియూ, కావున తన భర్త వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.45,908/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.304/MR/ జి.6/II/2016, తేది.04-05-2016 నందు శ్రీమతి పి.వరలక్ష్మి, W/o. పి.ద్వారకా ప్రసాద్, చనిపోయిన రోడ్ గ్యాంగు మజ్దూరుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.42,177/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.42,177/-లను (నలభై రెండువేల నూట డెబ్బది ఏడు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి పి.వరలక్ష్మి, W/o. పి.ద్వారకా ప్రసాద్, చనిపోయిన రోడ్ గ్యాంగు మజ్దూరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C4-112943/2016)

15/133 - శ్రీ యం.రామారావు, వర్కు ఇన్స్పెక్టరు ది:25-04-2016న గల అర్జీ నందు వారి భార్య శ్రీమతి యం.శ్రీదేవికి "Obesity, Cholelithiasis - Symptomatic" వైద్యము నిమిత్తము సతీష్ గ్యాస్ట్రో మరియు లివర్ సెంటర్, విజయవాడ నందు ది.24-12-2015 నుండి 27-12-2015 వరకు జరిగిన చికిత్సకు ఖర్చుచేసిన మొత్తము రూ.48,616/-లను మెడికల్ రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుచూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ Rc.No.264/MR/G6/II,Dt.20-04-2016 నందు శ్రీ యం.రామారావు, వర్కు ఇన్స్పెక్టరు వారి భార్య అయిన శ్రీమతి యం.శ్రీదేవికి చెల్లించవలసిన మొత్తము రూ.30,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు, 1972 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, శ్రీమతి యం.శ్రీదేవి భర్త: శ్రీ యం.రామారావు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ నిమిత్తము రూ.30,000/-లు (ముప్పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C5-104802/2016)

16/134 - శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.18-09-2015 నుండి ది.18-02-2016 వరకు డా.రమేష్ కార్డియాక్ స్పెషాలిటీస్ హాస్పటల్స్, విజయవాడ నందు "CAD/S/P/ CABG, HTN" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.15,640/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ 300/MR/G6II/15, Dt.20-05-2016 నందు శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.15,640/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, HM&FW(K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, HM&FW(K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.15,640/-లను (పదిహేనువేల ఆరువందల నలభై రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-107995/2016)

(E No.45938/2016)

17/135 - శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి వి.మీరాబి, ది.02-10-2015 నుండి ది.01-03-2016 వరకు డా.రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లిమిటెడ్, విజయవాడ నందు "CAD, S/P PCI"కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.8,678/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ 302/MR/G6II/2016, dt.20-05-2016నందు శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.8,378/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.8,378/-లను (ఎనిమిదివేల మూడు వందల డెబ్బది ఎనిమిది రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంటు ఇంజినీరు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-112720/2016).

(E.No.49427/2016)

18/136 - శ్రీ కె.సైదులు, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి కె.కౌసల్య ది.06-10-2015 నుండి ది.08-10-2015 వరకు హరిణి గ్యాస్ట్రో సెంటర్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చేరి "Carcinoma Head of Pancreas" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.16,585/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ 120/MR/G6II/2015, dt.20-04-2016నందు శ్రీ కె.సైదులు, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.14,113/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్

జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.14,113/-లను (పద్నాలుగు వేల నూటపదమూడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ కె.సైదులు, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-102271/2016).

(E.No.36875/2016)

19/137 - శ్రీ జి.సత్యనారాయణ, రిటైర్డు బిల్లు కలెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.04-10-2015 నుండి ది.07-10-2015 వరకు హార్ట్ కేర్‌సెంటర్, విజయవాడ నందు "CAD-UNSTABLE ANGINA. GOOD LV SYSTOLIC GUNCTION" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.28,489/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ 194/MR/G6II/16, Dt.30-04-2016 నందు శ్రీ జి.సత్యనారాయణ, రిటైర్డు బిల్లుకలెక్టరు, వారికి చెల్లించవలసిన మొత్తము రూ.28,389/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.28,389/-లను (ఇరవై ఎనిమిదివేల మూడువందల ఎనభై తొమ్మిది రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ జి.సత్యనారాయణ, రిటైర్డు బిల్లు కలెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-150354/2015)

(E No.21118/2016)

20/138 - శ్రీ యన్.ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి యన్.గోవర్ధని, ది.09-10-2015 నుండి ది.14-10-2015 వరకు విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చేరి "K/L/O, DVT (Lt), L/L, Type-2, DM/ 4TN Sepsis Acute Viral Fever, Hypoglacemia (corrected)కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.24,028/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ 121/MR/G6II/2015, dt.22-04-2016నందు శ్రీ యన్. ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.20,588/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006,

జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.20,588/-లను (ఇరవై వేల ఐదువందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ యన్. ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-158774/2015).
(E.No.32463/2015)

21/139 - శ్రీ యన్.ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి యన్.గోవర్ధని, ది.24-08-2015 నుండి ది.03-09-2015 వరకు డా.రమేష్ కార్డియాక్ స్పెషాలిటీస్ హాస్పటల్స్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చేరి "Deepvein thrombosis of Let Lower Limb Normal LV Systolic Function"కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,61,882/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis No.2736 (1) /MA-A/2016, Dt.25-04-2016 నందు శ్రీ యన్.ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,00,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,00,000/-లను (ఒక లక్ష రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ యన్.ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-158776/2015).
(E.No.32453/2015)

22/140 - శ్రీ యం.శ్యామ్ సురేంద్రబాబు, జూనియర్ అసిస్టెంటు తన అర్జీనందు తన తండ్రిగారికి "CAD, Severe LV Dyfunction, S/p CABG Type-2, DM, HTN" కు విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ది.12-12-2015 నుండి ది.20-12-2015 వరకు ఇన్‌పేషెంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.66,576/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది.డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.4361/(1)/MA-B/2016, Dt.26-04-2016 నందు తండ్రిగారి వైద్య ఖర్చుల క్రింద రూ.65,976/-లు శ్రీ యం. శ్యామ్ సురేంద్రబాబు, జూనియర్ అసిస్టెంటుకు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

కావున, డి.డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.65,976/-లను (అరవై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బది ఆరు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ యం. శ్యామ్ సురేంద్రబాబు, జూనియర్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-102151/2016).

23/141 - శ్రీ పి.రాజ్‌కుమార్, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.6090 ది.16-11-2015 గల అర్జీ నందు తన భార్య అయిన శ్రీమతి పి.లూర్దమ్మకు వైద్యం నిమిత్తం అనూ హాస్పటల్, విజయవాడ నందు యిన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ ఆ వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు రూ.91,612/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి పంపగా వారి యొక్క లేఖ L.Dis.No.2957(1)MA-A/2016, Dt.13-2-2016 నందు శ్రీ పి.రాజ్‌కుమార్, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.6090, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తం రూ.40,270/- లుగా సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు స్క్రూటినీ ద్వారా తెలియచేసిన మొత్తము రూ.40,270/- లను మెడికల్ రీయిబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.రాజ్‌కుమార్, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.6090 నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఈ ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F11-122095/2016)

24/142 - శ్రీ పి.రాజ్‌కుమార్, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.6090 ది.16-11-2015 గల అర్జీ నందు తన కుమారునికి వైద్యం నిమిత్తం అనూ హాస్పటల్, విజయవాడ నందు యిన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ ఆ వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు రూ.84,297/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి పంపగా వారి యొక్క లేఖ L.Dis.No.2954(1)MA-C/2016, Dt.5-4-2016 నందు శ్రీ పి.రాజ్‌కుమార్, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.6090, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తం రూ.68,772/- లుగా సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు స్క్రూటినీ ద్వారా తెలియచేసిన మొత్తము రూ.68,772/- లను మెడికల్ రీయిబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.రాజ్‌కుమార్, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.6090 నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఈ ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F11-122725/2016)

25/143 - శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టర్ వారు తన అర్జీ నందు "CKD SEVER AZOTOMIZ WITH HTN WITH Rt. RADIAL AVE DONE" చికిత్స నిమిత్తం అరుణ్ కిడ్నీ సెంటరు, విజయవాడ నందు ది.14-10-2015 నుండి ది.21-10-2015 వరకు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యం నిమిత్తంగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లుల మొత్తం రూ.49,241/-లను రీయింబర్సు చేయవలసినదిగా సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.1406/MR/G6II/15, Dt.22-3-2015 నందు శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టర్‌కు రూ.48,475/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms. No.74, HM & FW (K1) Dept., dt.15-3-2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియచేసిన మొత్తం రూ.48,475/- లను (నలభై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బది ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టర్ వారికి చెల్లించుటకుగాను స్థాయి సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C5-153726/2015)

26/144 - శ్రీ టి.ఎస్.ఎస్.శర్మ, రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి టి.శారద గారు ది.2-10-2015 నుండి ది.5-10-2015 వరకు "Right Leg Fracture" ట్రీట్‌మెంటు నిమిత్తము ఎమ్.జె.నాయుడు హాస్పటల్స్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.40,835/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.201/MR/G6II/16, dt.12-5-2016 నందు శ్రీ టి.ఎస్.ఎస్.శర్మ, రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM & FW(K1) Dept., dt.15-3-2005 లను అనుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ టి.ఎస్.ఎస్.శర్మ, రికార్డు అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C24-108837/2016)

27/145 - శ్రీమతి పి.సలోమి, సోషల్ వర్కరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తాను ది.22-10-2015 న "Trinnaller LT ankle disc location C Type II DM" ట్రీట్‌మెంటు నిమిత్తము ఎన్.ఆర్.ఐ. హాస్పుటల్స్, చినకాకాని నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.29,520/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జత పరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.303/MR/G6II/16, dt.20-5-2016 నందు శ్రీమతి పి.సలోమి, సోషల్ వర్కరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-3-2005 లను అనుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.10,000/- లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి పి.సలోమి, సోషల్ వర్కరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C24-112603/2016)

28/146 - ది.31-07-1995న పదవీ విరమణ చేసిన శ్రీ యం.రాబర్ట్ జోనా, రిటైర్డు రెవిన్యూ ఆఫీసరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ సవరణ ఉత్తర్వుల సంఖ్య నెం.257/స్పెషల్‌సెల్/2016-17, తేది.09-05-2016 నందు సదరు పింఛనుదారుకు ప్రభుత్వము వారు జి.ఓ.యమ్.యస్.నెం.223, తేది:15-12-2014 ననుసరించి పింఛను నెలకు రూ.2,096/- నుండి రూ.2,135/-లకు సవరించుచూ (నెలకు పింఛను రూ.39/-లు పెంచుతూ) సదరు సవరింపు ప్రకారము ది:25-05-1998 నుండి పింఛను బకాయిలు చెల్లించుటకు సిఫార్సు చేసినారు. మరియు అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.2,135/-ల చొప్పున ది.05-07-2002 వరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.1,281/-ల చొప్పున కుటుంబ పింఛనుదారుకు నిబంధనల ప్రకారము చెల్లించవలయునని సిఫారసు చేసినారు.

కావున, సవరించిన పింఛనును శ్రీ యం.రాబర్ట్ జోనా, రిటైర్డు రెవిన్యూ ఆఫీసరుకు ది:25-05-1998 నుండి అమలుపరుచుటకు అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-104683/2016) (E.No.82801/2016)

29/147 - ది.30-09-2014వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ యం.వి.సుబ్బారావు, సూపరింటెండెంట్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No. MC/004465/RSP/P-2/2016-17, Dt.11-05-2016 ద్వారా ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) a) ప్రస్తుతము శ్రీ యం.వి.సుబ్బారావు, సూపరింటెండెంట్‌కు 2015 పి.ఆర్.సి. ప్రకారము సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.34,875/- చొప్పున పింఛనుదారుకు నిబంధనల ప్రకారము 2015 పి.ఆర్.సి. నిబంధనల ప్రకారం ది.01-10-2014 నుండి చెల్లించబడును.

b) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/004465/SP/P-2/2015-16, Dt.27-04-2015 ప్రకారము మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.17/79, Dt.23-05-2015 ప్రకారము మంజూరు చేయబడిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.16,600/- లు చొప్పున పింఛనుదారుకు ది.01-10-2014 నుండి చెల్లించబడుచున్నది.

c) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను రూ. 34,875/-
గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను రూ. 16,600/-
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము రూ. 18,275/-

2) 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.34,875/- చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.26-12-2021 వరకు, ఆ తదుపరి ది.27-12-2021 నుండి నెలకు రూ.20,925/-లు చొప్పున చెల్లించబడును.

కావున సదరు 2015 PRC ప్రకారము సవరించిన పదవీ విరమణ లాభములను శ్రీ యం.వి.సుబ్బారావు, సూపరింటెండెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-119232/2016).
(E.No.64381/2016).

30/148 - ది.30-09-2014వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ యం.వి.సుబ్బారావు, సూపరింటెండెంట్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No. MC/004465/RSP-2/2016-17, Dt.11-05-2016 ద్వారా ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన కమ్యూటేషను పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) a) ప్రస్తుతము శ్రీ యం.వి.సుబ్బారావు, రిటైర్డు సూపరింటెండెంట్ గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము సవరించిన కమ్యూటేషను వాల్యూ రూ.14,01,305/- లు ఒకే మొత్తముగానూ, ("C" లో తెలిపిన విధముగా) .

b) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.1707/P-2/2015-16, Dt.05-10-2015 ప్రకారము మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.286, Dt.26-11-2015 ప్రకారము కమ్యూటేషను వాల్యూ రూ.6,67,001/- మంజూరు చేయడమైనది.

2) కమ్యూటేషను వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూటేషను వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటినుండి తన పింఛను రూ.34,875/-ల నుండి రూ.13,950/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.20,925/- లు చెల్లించబడును.

కావున సదరు 2015 PRC ప్రకారము సవరించిన కమ్యూటేషను వాల్యూ లాభములను శ్రీ యం.పి. సుబ్బారావు, రిటైర్డు సూపరింటెండెంట్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-119232/2016).
(E.No.64381/2016)(2).

31/149 - శ్రీ వి.సుబ్బారావు, రిటైర్డ్ పి.హెచ్.వర్కర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/04398/COM/2823/P2/2015-16, తేది: 23-2-2016 నందు ఈ దిగువ తెలిపిన కమ్యూటేషన్ లాభములను నిర్ణయించి పంపినారు.

1) కమ్యూటెడ్ వాల్యూ రూ.3,44,935/-
2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.8,770/- నుండి నెలకు రూ.3,508/- మినహాయింపు చేసి మిగిలిన రూ.5,262/- లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ లాభములు శ్రీ వి.సుబ్బారావు, రిటైర్డ్ పి.హెచ్.వర్కర్ గారికి మంజూరు చేయుటకు గాను అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-126385/2015)

32/150 - ది.10-1-2015వ తేదీన మరణించిన డి.వీరయ్య, పి.హెచ్.వర్కరు వారి భార్య అయిన శ్రీమతి డి.నాంచారమ్మ గారికి మరియు వారి కుమారులు శ్రీ డి.హనుమంతరావు, శ్రీ డి.వరకుమార్ గార్లకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/004574/FP/P2/2015-16, తేది: 9-3-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పారితోషికము రూ.3,46,788/- మూడు సమాన భాగాలుగా రూ.1,15,596/-ల చొప్పున
2) కుటుంబ పింఛను నెలకు రూ.7,220/- చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల వరకు అనగా ది.10-9-2022 వరకు లేదా ది.11-9-2022 నుండి నెలకు రూ.4,332/- చొప్పున నిబంధనల మేరకు ఏది ముందయితే అంతవరకు చెల్లించవలసినదిగా తెలియచేసినారు.

కావున, సదరు పింఛను లాభములను శ్రీమతి డి.నాంచారమ్మ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-138941/2015)

33/151 - ది.30-06-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ వి.రామారావు, రిటైర్డు పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.2896 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/04563/SP/2015-16, Dt.-03-2015 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను రూ.7,640/-ల చొప్పున ది.01-07-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ .4,48,520/-లు ఒకే మొత్తముగాను,

కావున సదరు పింఛను లాభములు శ్రీ వి.రామారావు, రిటైర్డు పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.2896 గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-131192/2015).

34/152 - ది.30-06-2015న రిటైర్ అయిన శ్రీమతి కె.వీరమ్మ, కోడ్ నెం.3064 రిటైర్డు పి.హెచ్. వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/04566/SP/2015-16, Dt.-02-2016 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.9,015/-ల చొప్పున ది.01-07-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.5,29,238/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.9,015/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2020 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.01-07-2020 నుండి నెలకు రూ.5,409/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి కె.వీరమ్మ, కోడ్ నెం.3064 రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-123948/2015).

35/153 - ది.30-06-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీమతి జి.మంగమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.6089 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/04575/SP/P2/2015-16, Dt.09-03-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను రూ.3,350/-ల చొప్పున ది.01-07-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.1,51,461/-లు ఒకే మొత్తముగాను,

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి జి.మంగమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.6089 గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-131220/2015).

36/154 - ది.16-12-2014వ తేదీన మరణించిన డి.శ్రీనివాస రావు, పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.3695 వారి భార్య అయిన శ్రీమతి డి.లక్ష్మి మరియు శ్రీ డి.హరి శివ కుమార్, శ్రీ డి.సతీష్ కుమార్ గార్లకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/004481/FP/P2/2014-15, Dt.25-05-2015 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పారితోషికము రూ.3,77,055/-ల చొప్పున మూడు సమాన బాగాలుగా రూ.1,25,685/-ల చొప్పున,
2) కుటుంబ పింఛను నెలకు రూ.7,850/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.01-07-2021 నుండి నెలకు రూ.4,710/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి డి.లక్ష్మి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-116826/2015).

37/155 - ది.03-07-2011న మరణించిన శ్రీ యన్. కనకయ్య, పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.5562 గారి భార్య అయిన శ్రీమతి యన్. కొండమ్మ గారికి మరియు శ్రీ యన్. రమేష్, శ్రీ యన్. నరసింహారావు, శ్రీ యన్.అశోక్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/004567/FP/P2/2015-16, Dt.28-02-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పారితోషికము రూ.94,708/-ల చొప్పున నాలుగు సమాన భాగాలుగా రూ.23,677/-ల చొప్పున,
2) కుటుంబ పింఛను నెలకు రూ.3,870/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.02-07-2018 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.03-07-2018 నుండి నెలకు రూ.3,350/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి యన్. కొండమ్మ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-101388/2016).

38/156 - ది.17-09-2015వ తేదీన మరణించిన శ్రీ యమ్.ఫకీర్, పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.5124 వారి భార్య అయిన శ్రీమతి యమ్. బుచ్చమ్మ గారికి మరియు కుమారులు, కుమార్తెలు అయిన యం. జానకీ దేవి, శ్రీ యం. శ్రీనివాసరావు, యం.రేణుకా దేవి, శ్రీ యం.కనక రాజు, శ్రీ యం.శివ రామకృష్ణ రాజు, శ్రీ యం.కాళేశ్వర దేవి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/004573/FP/P2/2015-16, Dt.09-03-2016 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పారితోషికము రూ.2,81,421/-లు ఏడు సమాన భాగాలుగా రూ.40,203/-ల చొప్పున,
2) కుటుంబ పింఛను నెలకు రూ.12,920/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.17-09-2022 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.18-09-2022 నుండి నెలకు రూ.7,752/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి యమ్. బుచ్చమ్మ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-158711/2015).

39/157 - ది.12-03-2015వ తేదీన మరణించిన శ్రీసి.హెచ్. ఈదయ్య, పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.4453 వారి భార్య అయిన శ్రీమతి సి.హెచ్. కోటమ్మ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/004555/FP/P2/2015-16, Dt.30-11-2015 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పారితోషికము రూ.3,08,256/-లు ఒకే మొత్తముగాను,
2) కుటుంబ పింఛను నెలకు రూ.7,220/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.12-03-2022 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి ది.13-03-2022 నుండి నెలకు రూ.4,332/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయునని తెలిపినారు.

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి సి.హెచ్. కోటమ్మ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-145861/2015).

40/158 - ది.30-6-2013న వయో పరిమితిపై పదవీ విరమణ చేసిన శ్రీ రెడ్డి నరసింహారావు, ఇన్‌ఛార్జి డ్రైవరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ నెం.SA.No.MC/004140/RG/P-2/2016-17, తేది: 11-5-2016 నందు ది.01-01-2013 నుండి ది.30-06-2013 వరకు ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు అమలులో వున్న D.R. (D.A) - 54.784% ప్రకారం ఈ దిగువ తెలిపిన విధముగా సవరించిన (రివైజ్డు) పదవీ విరమణ పారితోషికము లాభములను మంజూరు చేయుటకుగాను సిఫార్సు చేసినారు

ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము (D.R.- 54.784%) రూ.4,86,519/-
గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము (D.R.- 47.936%) రూ.4,65,003/-
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము పారితోషికము = రూ. 21,516/-

కావున సదరు సవరించిన పదవీ విరమణ పారితోషిక లాభములను శ్రీ రెడ్డి నరసింహారావు, ఇన్‌ఛార్జి డ్రైవర్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-118551/2016) (E.No.65701/2016).

41/159 - ది.30-6-2016న వయో పరిమితిపై పదవీ విరమణ చేయబోవుచున్న శ్రీ బి.ఎలియ, రోడ్డు గ్యాంగు మజ్దూరు గారికి 2015 PRC ప్రకారం, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.MC/004596/SP/P-2/2015-2016, తేది: 18-5-2016 నందు ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు (నిర్ణయించినారు).

1) శ్రీ బి.ఎలియ, రోడ్డు గ్యాంగు మజ్దూరు గారికి పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,550/- లు చొప్పున పింఛనుదారుడు పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి అనగా ది.1-7-2016 నుండి చెల్లించబడును.
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,85,922/- లు ఒకే మొత్తము గాను, వీరి యొక్క పింఛను ప్రతిపాదనలు పదవీ విరమణ తేదీ కన్నా ముందుగానే రావడం వలన వీరికి మంజూరు కాబడిన పదవీ విరమణ పారితోషికము నుండి రూ.1,000/- లను నిలుపుదల చేసి మిగిలిన మొత్తమును చెల్లించబడును.
3) కుటుంబ పింఛను నెలకు రూ.18,550/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-6-2021 వరకు, ఆ తదుపరి ది.1-7-2021 నుండి నెలకు రూ.11,130/-లు చొప్పున శ్రీ బి.ఎలియ, రోడ్డు గ్యాంగు మజ్దూరు గారి భార్య అయిన శ్రీమతి బి.జయామణికి చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ బి.ఎలియ, రోడ్డు గ్యాంగు మజ్దూరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-118561/2016) (E.No.69347/2016)

